R.No.M 3152. Estd. 1930

# ఎలెక్షన్ సప్లిమెంటు జమీన్‌రైతు

THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S.I.)

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 17 సంచిక 11 సప్లిమెంటు | ఆదివారం - 17-3-46 - నెల్లూరు. | వెల 0—1—6

## కులవిభజన కూడనిపని.



విద్యా, వైజ్ఞానిక, ఆర్థిక అభ్యున్నతికి కులములవారి విభజన పద్ధతి నష్టదాయకమని, పై తరగతుల వారికి పైతము నష్టదాయకమేనని నిరూపణమైంది.

ఆధునికసమాజంలో, అభివృద్ధి నిరోధకమైన కులముల వారి విభజన నిరుపయోగమనీ, పరిహితమనీ తేలింది. కాబట్టి ఆధునిక సమాజపరిస్థితులలో కులముల వారీ విభజనతగనిది. హోదాలో గాని, అవకాశములలోగాని ఒకే కులంలోనివారికిగూడ సమానత వుండదు, రాజకీయముగ ప్రజాస్వామికముగాని, ఆర్థికముగ ప్రజాతంత్రముగాని కులముపద్ధతిపై నడిచే సమాజంలో వుండజాలదు. కాబట్టి కులముల తెగంపై ఆధారపడియుండే సాంఘికవ్యవస్థా విధానముకన్న, ఆధునిక సాంఘికవ్యవస్థా విధానమును కున్న (రాజకీయార్థిక, వైజ్ఞానిక ప్రజాతంత్ర విధానము) మనలను తప్పనిసరిగ యెన్నుకుంటోంది. దేశం లోనేమకోటకలిమాత్రమే యీ మర్దనంలోనుంచి జయప్రదంగా బయటపడగలదు. —నెహ్రూ!

# ఓటుతో స్వేచ్ఛాకోట పట్టనున్న కాంగ్రెసును బలపరచండి



కాంగ్రెసు కీర్తికి కళంకం తేరాదు. —ఆజాద్.



ఓటర్లు కాంగ్రెస్ యాత్రార్థులై కాంగ్రెస్ అభ్యర్థులకే ఓట్లనివ్వెదరుగాక. —పట్టాభి.



దక్షిణాదివారందరు జాతీయకాంగ్రెస్ ప్రతిష్ఠను కాపాడుకోగలరని నావిశ్వాసము. —పటేల్

## కాంగ్రెస్‌కు ఓటంటే స్వరాజ్యానికి రహదారి

పండిట్ నెహ్రూ

కాంగ్రెసుకిచ్చేటి ప్రతివోటు భారత స్వాతంత్ర్యానికే. ఆంధ్ర వోటర్లందరు కాంగ్రెస్ అభ్యర్థులకే ఓట్లనిచ్చి కాంగ్రెసుకు అఖండవిజయం చేకూర్చగలరని విశ్వసిస్తున్నాను.

# రైతు - కూలీ ప్రజారాజ్యం కావాలా? కమ్యూనిస్టు ఏకఛత్రాధిపత్యం కావాలా?

శాసనసభ ఎన్నికలలో పోటీచేయుచున్న కాంగ్రెసు-కమ్యూనిస్టుపార్టీల ప్రణాళికలు, కార్యక్రమములను గత నాల్గువారాలుగ వరుసగా చర్చించి, కాంగ్రెసు ప్రాశస్త్యమును ప్రకటించాము. ఎన్నికలు ప్రారంభం కాబోతున్నాయి. ఎన్నికలలోపు మరొక విజ్ఞప్తి సందచేసుకొనేఅవకాశం 'జమీన్‌రైతు'లో లభించదు. ఇదేకడసారి విజ్ఞప్తి. ఓటర్ మహాశయులారా: నిర్ణయించుకోండి. కదలిరండి. కాంగ్రెస్‌నే గెలిపించండి. రైతు-కూలీ ప్రజారాజ్యం నెలకొల్పుకోవాలంటే, ప్రజలందరికి కూడు, గుడ్డ, స్వాతంత్ర్యము, శాంతి సౌఖ్యములు చేకూరాలంటే కాంగ్రెసు పసుపుపెట్టెలలోనే మీమీ ఓట్లను పడవేయండి. కాంగ్రెసే మన ఏకైకసంస్థయని 25తేది ఇండియాలో అడుగుపెట్టనున్న బ్రిటిష్‌మంత్రాంగ రాయబారవర్గముకు జవాబివ్వండి. మన స్వాతంత్రకాంక్షను ఓట్లద్వారా సైతం చాటండి.

## ప్రజలందరికి కూడు, గుడ్డ, స్వాతంత్ర్యము, శాంతి, సౌఖ్యము చేకూరాలంటే కాంగ్రెస్‌కే ఓట్లివ్వండి

ఏకే మేముమాత్రం స్వరాజ్యం వద్దంటున్నామా? అని కాంగ్రెసు ప్రత్యర్థులు ప్రశ్నించవచ్చు. ఈదేశ ప్రజలు 40 కోట్ల మందిగూడ, కడకు ప్రభుత్వోద్యోగులు సైతం స్వరాజ్యము నాకాంక్షించేవారే; అది కాదనలేము. కాని ఏటువంటి స్వరాజ్యము నెవరు కోరుతున్నారు అనేవిషయమై ఆలోచిస్తే కమ్యూనిస్టులు సాధిస్తామనే స్వరాజ్యం నిజమైన స్వరాజ్యం గాదనీ, ప్రజలందరినీ, ముఖ్యంగా గ్రామీణప్రజలను రైతు, కూలీ, మధ్యతరగతి శ్రమజీవులందరినీ కార్మిక నియంతృత్వమనే యినుప పాదముక్రింద అణచియుంచే, స్వేచ్ఛారహిత రాజ్యమేనని, దాని నరాజ్యమని, హిట్లరునుబోలిన నియంతృత్వ రాజ్యమని విదితమౌతుంది.

మనకుకావలసింది ఒక వర్గం పేరులో ఒకముఠా ఏకఛత్రాధిపత్యం వహించి, ప్రజాభిప్రాయప్రకటనకు ప్రజల అభీష్టప్రకటనకు అవకాశ మీయకుండ కమ్యూనిస్టు నియంతృత్వాధికారమా? లేక శ్రమజీవులందరికీ (రైతు, కూలీలు, ఇతర చేతిపరిశ్రమదారులు, చిన్నగుమాస్తాలు వగైరా మధ్యతరగతి) ప్రజలందరికి సమాన రాజ్యాధికారం కల్గించే రైతు కూలీ ప్రజారాజ్యమా? నిర్ణయించుకోండి. ఎన్నికల ద్వారానే తేల్చిచెప్పండి.

కమ్యూనిస్టులు వాంఛించేది శ్రమజీవులందరి స్వరాజ్యంగాదని, కార్మికుల నియంతృత్వాధిపత్యమేనని కమ్యూనిస్టు కులగురువు కామ్రేడ్ స్టాలిన్ చెప్పిన ఈ క్రిందిమాటలే నిరూపిస్తాయి.

'లెనిన్ వచనంను విడనాడిపోతూ, కార్మిక నియంతృత్వమును సంరక్షించుకుంటూ, ఇల పరచుకొనవలసిన భారమును మన శిరముపై వుంచిపోయాడు.'

1942 జనవరి 26 న అఖిల సోవియట్ కాంగ్రెస్ లో స్టాలిన్.

ప్రపంచములో సుస్థిర శాంతి, సౌఖ్యములు ఏర్పడాలంటే, యుద్ధాలు అంతమందాల.

యుద్ధాలు అంతమందాలంటే యుద్ధములకుమూల కారణమగు దోపిడివిధానం రూపుమాయాల.

దోపిడివిధానం రూపుమాయాలంటే, సాంఘిక వ్యవస్థ పునర్నిర్మితంగావాల. ప్రపంచ ఆర్థికసంపద సక్రమముగ పంపిణీజరగాలి.

రెండు రకాలయిన దేశాలు.

పారిశ్రామిక దేశాలు, వ్యవసాయదేశాలు అని

(కొంరస 4 వ పేజి)

## కాంగ్రెస్‌ను గెలిపించండి.

శాసనసభా కార్యక్రమం తప్పనిసరియైపోయింది. ఇక ప్రతిపక్షాలకు, ప్రజా విరోధులకు అందు తావుండుచో జాతీయోద్యమానికి కీడు చేకూరవచ్చు. అట్టి పుపద్రవం రాకుండ చూచుకొనుటకే కాంగ్రెస్ ఎన్నికలలో పాల్గొంటున్నది.

మీరందరూ కాంగ్రెసును బలపరచాలని నా ప్రార్థన.

—గాంధీజీ



ఢంకా గొట్టరా తమ్ముడా - విజయ - ఢంకా ॥

ఎఱ్ఱ పెట్టెగాని -
నల్ల పెట్టెగాని -
తెల్ల పెట్టెగాని -
ఏ పెట్టె జూచినా - మా పెట్టెకాదనీ,

పసుపు పెట్టొక్కటో - ప్రజల పెట్టెయనుచు,
దానిపూజించుటే - ధర్మమార్గంబనుచు
గాంధి ఆజ్ఞకు - మనము - కట్టుబడాలనుచు. ॥ ఢంకా ॥

ఇతరపక్షాలన్ని - యెగిరిపడి పోయినాయి ✓
కాంగ్రెసు పక్షమే - ఘనముగ వెలసింది ✓
దుష్టప్రచారాలు - మాసుకపోయినాయి
దౌర్జన్యపథాలు - తగలబడి పోతాయి
సత్య అహింసలే - నిత్యమయి నిలచాయి
కాంగ్రెసు దేశాన్ని కాపాడుతుందనీ ॥ ఢంకా ॥

